


# రుచికరమైన ఆహారం అందించాలి

అసంపూర్తి పనులను పూర్తి చేయాలి

గండీడ్, హన్వాడ మండలాల్లో విస్తృత పర్యటన

కలెక్టర్ విజయేందిర బోయి

7

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 17 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 08




# 4 వేల మందికి భూపట్టాలు

## సర్వేలో 3వేల మంది అనర్హుల గుర్తింపు

తిరుమలగిరిలోనే తొలుత భూభారతి పట్టాలు

మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం

రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జటిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు.



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం నాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి ..మిగతా 2లో

# ప్రజలకు చేరువలో పాస్ పోర్ట్ సేవలు

పాస్ పోర్ట్ జారీలో ఐదో స్థానం తెలంగాణ

ఆధార్ కార్డు మాదిరి పాస్ పోర్ట్ కల్గి ఉండాలి

పాస్ పోర్ట్ సేవా కేంద్రం ప్రారంభం

మంత్రి పొన్నం ప్రభాకర్







**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** దేశంలోనే పాస్ పోర్ట్ జారీలో ఐదో స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ లో నూతన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ రియాజుల్ హసన్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి లతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోనే మొదటి మెట్రోలో ప్రారంభమైన మొదటి పాస్ పోర్ట్ ..మిగతా 2లో



కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్

# నిర్మాణం చేపట్టండి

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు డిల్లీలో రాంమోహన్ నాయుడును కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై చర్చించారు. కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజు బులిటీ సర్వే చేసినందుకు రాంమోహన్ నాయుడుకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ..మిగతా 2లో





# రూ.100 కోట్లతో... 100 రోజుల్లో పనులు చేపట్టాలి

మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్

బల్దియా కమిషనర్ కర్ణన్‌తో కానుకుంటలో కలిసి పర్యటించిన ఎంపీ

**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి అమీన్‌పూర్‌కు రూ.100 కోట్లతో రోజులు.100 వ్యవధిలో రోడ్డు పనులు మొదలు పెట్టాలని లేని పక్షంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బల్దియా కమిషనర్ కర్ణన్‌ను ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు. బీహెచ్‌ఈఎల్ నుంచి అమీన్‌పూర్..సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ పార్క్ వరకు రోడ్డు కనెక్టివిటీ గురించి కమిషనర్ కర్ణన్ కి ఎంపీ వివరించారు. నాలాకు ఆనుకొని ఉన్న అక్రమాణాలను ..మిగతా 2లో

## కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టండి



**మొదటి పేజీ తరువాయి...**

ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ త్వరగా ఫీజుబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రా%శీ%మోహన్ నాయుడుకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు హెవీ వాటర్ ప్లాంట్ ఐటీసీ బీపీఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజంకు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెంలో ఏర్పాటు చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడుకు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డెన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

## రూ.100 కోట్లతో... 100 రోజుల్లో పనులు చేపట్టాలి



**మొదటి పేజీ తరువాయి...**

తొలగించి నాలాపై నుంచి రోడ్డును వేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని,వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని కమిషనర్ కు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు కనెక్టివిటీ కోసం జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో గతంలో ప్రస్తావించడం జరిగిందన్నారు.100 రోజుల వ్యవధిలో రోడ్డు పనులు మొదలు పెట్టాలని,ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని జవాబుదారీతనంగా పనిచేయాలని,ప్రజలు పడుతున్న అవస్థలను తీర్చే బాధ్యత తమపై, జిహెచ్ఎంసి అధికారులపై ఉందని వెంటనే పనులు మొదలు పెట్టాలని హెచ్చరించారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు దిశా కమిటీ సభ్యులు కాసాల సుధాకర్, బిజెపి నాయకులు ఎడ్ల రమేష్, నర్సింగ్ గౌడ్, సందేళ్ల ఆంజనేయులు, ఈర్ల రాజు,కొండా లక్ష్మణ్ గుప్తా, రాచమల్ల సంతోష్ గౌడ్, వివిధ కాలనీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు చేరువలో పాస్ పోర్ట్ సేవలు

**మొదటి పేజీ తరువాయి...**

కేంద్రం ఎంజీబీఎస్ పాస్ పోర్ట్ కార్యాలయమని ప్రారంభించుకుంటున్న సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయంలో దేశంలోనే 5 వ స్థానంలో ఉందని, తెలంగాణలో 5 పాస్ పోర్ట్ కేంద్రాలు బేగంపేట ప్రధాన పాస్ పోర్ట్ కేంద్రంగా నిలిచిందని అలాగే ఎంజీబీఎస్, టోలిచౌకి , నిజామాబాద్ , కరీంనగర్ లలో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో రోజుకు 4500 పాస్ పోర్ట్ లు ఇచ్చే సామర్యం ఉందని తెలుపుతూ 750 నుండి 1200 స్లాట్స్ సామర్థ్యం పెంచుకోవాలని సూచించారు. ఎంపీగా ఉన్నకాలంలో కరీంనగర్ లో ప్రారంభించుకున్న పాస్ పోర్ట్ కేంద్రంలో 250 ఉండగా 500 స్లాట్స్ పెంచుకునే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.

ఆధార్ కార్డు మాదిరి ప్రతి ఒక్కరు పాస్ పోర్ట్ తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. గతంలో గల్ఫ్ దేశాలకు కార్మికుల మాదిరి విదేశాలకు వెళ్లేదని ఇప్పుడు విద్యా, ఉపాధి అవకాశాలు నిమిత్తం విదేశాలకు వెళ్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతీయుడిగా గుర్తింపు ఉండడానికి పాస్ పోర్ట్ అవసరమని అందరు తీసుకోవాలన్నారు.ఎంజీబీఎస్ లో పాస్ పోర్ట్ కేంద్రం అందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇక్కడ మెట్రో, బస్ స్టేషన్ ద్వారా వివిధ జిల్లాల నుండి ఇక్కడికి వచ్చి పాస్ పోర్ట్ తీసుకుపోవడానికి ఉపయోగపడుతుందని ఇక్కడ మెట్రో బస్ సౌకర్యం ఉండడం వల్ల ఎక్కువ స్లాట్స్ బుక్ అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. పాస్ పోర్ట్ కోసం వచ్చే వారిపట్ల సిబ్బంది మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, రాష్ట్రంలో




ఎంజీబీఎస్ లోనే పాస్ పోర్ట్ తీసుకుంటాం అనే విధంగా వ్యవహరించాలని సూచించారు. పాస్ పోర్ట్ వెరిఫికేషన్ లో పోలీస్ లు వేగవంతంగా చేపట్టాలని అన్నారు. మనం అప్లై చేసుకోగానే వెంటనే వెరిఫికేషన్ పూర్తి చేసుకొని పాస్ పోర్ట్ వచ్చేలా చర్యలు ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో పాస్ పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి విద్యావంతులు ఉన్నత చదువుల కోసం, ఉద్యోగుల కోసం అలాగే ఉపాధి అవకాశాల కోసం ఎందరో వెళ్లే సందర్భాల్లో బస్టాండ్,



మెట్రో స్టేషన్ ఉండటం సులభతరంగా ఉందని ఈ సందర్భంగా వివరించారు. హైదరాబాద్ బేగంపేట్ నందు 1976లో పాస్ పోర్ట్ కార్యాలయం ఉండటంతో కొంత ఇబ్బందులు ఉండేవని అన్నారు. హైదరాబాద్ మహానగరం పాస్ పోర్ట్ జారీలో దేశంలోనే ఐదవ స్థానంలో నిలిచిందని అలాగే తెలంగాణ పోలీస్ యంత్రాంగం పాస్ స్పోర్ట్స్ వెరిఫికేషన్ లో ముందుండాలని ఆయన సూచించారు. రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరికి పాస్ పోర్ట్ అవసరం పడుతుందని ఈ కేంద్రం ఏర్పాటుతో మరింత సులభతరం అవటం జరిగిందని తెలిపారు. అనంతరం పాస్ పోర్ట్ కార్యాలయంలోని ఉద్యోగులతో మాట్లాడారు. తదుపరి పాస్ పోర్ట్ కార్యాలయాన్ని పరిశీలించిప్రతి రోజు వచ్చే స్లాట్లు ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ కేజీ శ్రీనివాస, ఆర్ పిఓజె స్నేహజారెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, డిపిఓ శ్రీనివాసరావు వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 4 వేల మందికి భూపట్టాలు

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానారెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డిఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జటిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ ,ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా



నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి ( సాగర్) మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాల్లో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసు పుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 69వ ఎస్ జి ఎఫ్ క్రికెట్ సెలక్షన్స్

## ప్రతి పాఠశాల క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## మేడ్చల్ జిల్లా ఆర్టీపి మెంబర్ జైపాల్ రెడ్డి



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎదుగుదలకు దోహదం చేస్తాయని, కేవలం చదువులకు మాత్రమే ప్రాముఖ్యతనిస్తూ క్రీడలను మొబైల్ ఫోన్లకు పరిమితం చేస్తున్నారని , దీనివల్ల నేటి యువత ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారని మేడ్చల్ జిల్లా ఆర్టిపి మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపల్ పరిధి బొమ్మరాసి పేట్ లోని శాంతినికేతన్ విద్యాలయ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి శామీర్ పేట్ 69వ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రికెట్ సెలక్షన్స్ ను మేడ్చల్ జిల్లా ఆర్టిపి మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ప్రారంభించారు. శామీర్ పేట్, మూడు చింతలపల్లి మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పాఠశాల క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గెలుపోటములు అనేవి సహజమని, ఓటమికి కృంగిపోకుండా విజయం దిశగా పోరాడి గెలుపు తీరాలకు చేరాలని. అనంతరం ఎస్ జి ఎఫ్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లా స్థాయి అండర్ – 17 విభాగంలో మొదటి స్థానంలో నిలిచామని అదే వరవడిని కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా అదే ఫలితం పునరావృత్తం అయ్యేలాగా అండర్ – 17, అండర్ –14 విభాగాలలో ప్రతి ఒక్క క్రీడాకారుడు కష్టపడాలని అన్నారు. ఈ సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను త్వరలో జరగబోయే మేడ్చల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాలయ ప్రిన్సిపల్ దీపక్ రతన్, వ్యాయామ ఉపాధ్యాయులు మదన్ మోహన్ రెడ్డి, నరేష్, రాజశేఖర్, పి నరేష్, క్రికెట్ కోచ్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై స్వీపింగ్ పనులను పరిశీలించిన కమీషనర్ బి.శరత్.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి.** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రధాన రహదారులపైన పేరుకుపోయిన మట్టి ఇసుక ను శానిటేషన్ సిబ్బంది వశుభ్రపరిచారు. కార్పొరేషన్ పరిధిలోని 11 డివిజన్ లోని దర్గా ఖాలీజ్ ఖాన్, 20వ డివిజన్ లోని కాళీమందిర్ జంక్షన్,15వ డివిజన్ లోని సన్సిటీ ప్రధాన రహదారులపై స్వీపింగ్ పనులను కమీషనర్ బి.శరత్ చంద్ర పరిశీలించారు. రహదారిపై స్వీపింగ్ చేస్తున్న సమయంలో వేగంగా వచ్చే వాహనాలను దృష్టిలో పెట్టుకోని అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు రోడ్డులపై పేరుకుపోయి వాహన దారులు ప్రమాదాలకు గురికాకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. ప్రజలనుంచి ఎలాంటి పిర్యాదులు అందకుండా సకాలంలో సమస్యలపట్ల విధిగా వ్యవహరించిన తగిన చర్యలు తీసుకోగలరని పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలు తన దృష్టికి రాకముందే పరిష్కరించాలని అదేశించాడు.ఇట్టి కార్యక్రమంలో శానిటరి జవాన్లు మీర్జా టౌఫీక్, నరేందర్, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించారు

## మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :** జిల్లాలోని జర్నలిస్టులు అందరి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తల కొండపల్లి మాజీ ఎంపీపీ, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం నాడు ఆయన కార్యాలయంలో జర్నలిస్టుల రంగారెడ్డి జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా రావలసిన జర్నలిస్టుల కుటుంబా లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిరిసవాడ చంద్రశేఖర్, ఆమనగల్ బ్లాక్ సమన్వయ సమితి అధ్యక్షులు యూనుస్, బ్లాక్ కమిటీ అధ్యక్షులు దరువుల శంకర్, గౌరవ అధ్యక్షులు రాచాలపల్లి నరసింహ, సభ్యులు చప్పిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ప్రకాష్ గౌడ్.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి.** రాజేంద్రనగర్ సర్కిల్ ప్రాంతానికి చెందిన లబ్ధిదారులకు మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ పంపిణీ చేశారు.రాజేంద్రనగర్ మండలంలోని లబ్ధిదారులకు 184షాదీముబారక్, 92 కళ్యాణ లక్ష్మి, మొత్తం 276చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు పార్టీ నాయకులు లబ్ధిదారులు, తహసీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాల ద్వారా నేరల నియంత్రణ.

## డిసిపీ చింతమనేని శ్రీనివాస్.





**రాజేంద్రనగర్ (అక్షిత ప్రతినిధి)** రాజేంద్రనగర్ డీసీపీ పరిధిలో ఎక్కడకుండా నేరాలకు తావులేకుండా డ్రోన్ కెమెరాల పర్యవేక్షణతో నేరస్తులను, అసంఘిక శక్తుల ఆటకట్టించేబదుకు డ్రోన్ కెమెరాలు ఏంతగానో దోహదపడుతాయాన్ని రాజేంద్రనగర్ డిసిపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపారు. నేరలను గుర్తించి,క్షేణల్లో నేరస్తుల అడుగుజాదలను కనిపెట్టడంతో డ్రోన్ కెమెరాలు కీలక పాత్రను పోషిస్తాయని అయన అన్నారు. డీసీపీ పరిధిలోని రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ డ్రోన్ కెమెరాలు నేరలను గుర్తించడంలో, నిందితులను పట్టుకోవడంతో ఏంతగానో దొహపడుతాయాన్ని వివరించారు. ప్రత్యేక బృందాల సమక్షంలో నూతనంగా ఏర్పాటుచేసిన డ్రోన్ ను డీసీపీ ప్రారంభించారు.అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు దోపిడీలు చేసి తప్పించుకొని తిరిగే నేరస్తుల కదలికలను డ్రాన్ గుర్తిస్తుందన్నారు. మారు ఓముల ప్రాంతాల్లో జరిగే నేరలను సైతం డ్రోన్ గుర్తిస్తుందని అయన తెలిపారు.డ్రోన్ సహాయంతో నేరాలకు పాల్పదే నిందితుల కదలికలతోపాటు వారి ఫొటోలను సైతం డ్రోన్ తమకు సమాచారం చేరావేస్తుందని తెలిపారు.అసంఘిక శక్తులకు అడ్డలుగా మార్చుకొని చీకటి కార్యక్రమాలకు పాల్పదే నేరస్తుల సమాచారం సైతం డ్రోన్ గుర్తిస్తుందని డిసిపీ పేర్కొన్నారు. నేరస్తులను గుర్తించడంలో డ్రోన్లు ఖిలక పాత్రపోషిస్తాయని ప్రజలు నేరలపట్ల ఆందోళన చెందవద్దని సూచించారు.ప్రజలకు రక్షణ కల్పించడంలో రాజీ పడకుండా నేర రహిత సమాజాన్ని అందించడమే తమలక్ష్మని వివరించారు.మంగళవారం ప్రయోగించిన డ్రోన్ ప్రక్రియలో అత్తాపూర్ పోలీసులతోపాటు రాజేంద్రనగర్ ఏసీపీ, సిఐ లు, సిబ్బంది అలాగే క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు.

## కరాటేలో ఆకునూరు విద్యార్థుల ప్రతిభ



చేర్యాల అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లా చేర్యాలలో "జపాన్ కరాటే షోటో ఫెడరేషన్" తెలంగాణ వారి ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని రేణుకా గార్డెన్లో ఆదివారం జరిగిన "రాష్ట్రస్థాయి కరాటే బెల్టు టెస్ట్ టోర్నీ"లో ఆకునూరు పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పదిమందికి గోల్డ్ మెడల్స్, 9 మందికి సిల్వర్ మెడల్స్, 20 మందికి గ్రీన్ బెల్టు లు, ముగ్గురికి బ్లూ బెల్టులు, ముగ్గురికి ఆరెంజ్ బెల్టులు, ఐదుగురు ఎల్లో బెల్టులు సాధించారని అసోసియేషన్ చీఫ్ మరియు ఎగ్జామినర్ సెన్సాయి డాక్టర్. ఎం.ఎస్ పాషా ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి చైర్మన్ సైదా బేగం, గ్రామ పెద్దలు పూర ప్రముఖులు కొమ్మురవి, అందే నాని బాబు, అందే అశోక్, సూర రాజు, సూరా సంపత్, టీవీ నారాయణ, తదితరులు విద్యార్థులను అభినందించినారు.

## పెన్షనర్లకు అండగా నిలిచి సమస్యలు పరిష్కరిద్దాం



సత్తుపల్లి, అక్షిత న్యూస్: పెన్షనర్ల సర్వీసు విషయంలో ముందుగా నిలచి వారి సమస్యల మరిష్కారానికి అండగా నిలబడతామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ప్రకటించింది. మంగళవారం సత్తుపల్లి లోని సంఘ కార్యాలయంలో జరిగిన నూతన కమిటీ తొలి సమావేశంలో యూనిట్ అధ్యక్షులు కేశవరెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ఎస్టీఓ పరిధిలో గల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు.ఐడెంటిటీ కార్డుల పంపిణీ,లైఫ్ సర్టిఫికెట్ల ఆన్లైన్ సకాలంలో పూర్తి చేసామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంతో తమ సంఘం ప్రాతినిధ్యం జరుపుతున్నదని తెలిపారు. బుధవారం జరిగే తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం జాతీయ పతాక ఆవిష్కరణలో సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం యూనిట్ కార్యదర్శి ఏయస్.ప్రకాశరావు, ఉపాధ్యక్ష,సహాయ కార్యదర్శులు ఎన్.నర్సయ్య, జి.కృష్ణయ్య, బూరుగు దాసు,డి.కృష్ణయ్య,యోహాను,సాంబశివరెడ్డి, వాణి,మహమూద్, జిల్లా నాయకులు చెంచిరెడ్డి,మధుసూదన రాజు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల కళాశాలలో వివాదం

**సస్పెండ్ చేసిన ప్రిన్సిపల్, వార్డెన్‌కు మళ్లీ అదే చోట పోస్టింగులు**

**దళిత మహిళా ఫిజికల్ డైరెక్టర్ పై అన్యాయపు బదిలీ**

**ఐటిడిఏ ఏపీవో డేవిడ్ రాజ్‌పై పారదర్శకత లేని విచారణ ఆరోపణలు**

**ఐటిడిఏ ఏపీవో డేవిడ్ రాజ్‌పై పారదర్శకత లేని విచారణ ఆరోపణలు**

**గిరిజన సంఘాల ఆగ్రహం జేఏసీ నాయకుడు తెల్లం నరేష్ విమర్శలు**



భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత ప్రతినిధి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని గిరిజన గురుకుల కళాశాలలో మరొకసారి వివాదం చెలరేగింది. విద్యార్థులకు ఇచ్చే భోజనంలో పురుగులు రావడంతో నెల క్రితం సంచలనం సృష్టించిన ఘటనలో ప్రిన్సిపల్, వార్డెన్‌లను అధికారులు సస్పెండ్ చేశారు. కానీ నెల రోజులకే వారిద్దరికీ తిరిగి అదే కళాశాలలో పోస్టింగులు ఇవ్వడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకుడు తెల్లం నరేష్ ఈ విషయంపై పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, "విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు కలిగించే ఘటనలో తప్పుచేసిన వారిని తిరిగి అదే చోట నియమించడం విచిత్రం. భద్రాచలం ఐటిడిఏ ఏపీవోగా కొనసాగుతున్న డేవిడ్ రాజ్ విచారణను పారదర్శకంగా చేయకుండా, తప్పుడు రిపోర్టులు పంపారని" ఆరోపించారు.అంతేకాకుండా ఘటనకు సంబంధం లేకుండా, తన విధులను నిర్వర్తిస్తున్న ఒక దళిత మహిళా ఫిజికల్ డైరెక్టర్‌ను ఆధారాలు లేని ఆరోపణలతో బదిలీ చేయించారని ఆయన మండిపడ్డారు. "తప్పు చేసినవారికి రక్షణ కల్పించడం, నిర్దోషులను శిక్షించడం అన్యాయం. వెంటనే డేవిడ్ రాజ్‌ను బదిలీ చేసి, గిరిజన చట్టాల ప్రకారం ఒక గిరిజన ఉద్యోగిని ఏపీవోగా నియమించాలి" అని డిమాండ్ చేశారు. అదేవిధంగా, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలు చేపట్టడంతో పాటు న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## ఐదో రోజుకు గిరిజన ఆశ్రమపాఠశాల హాస్టల్ కార్మికుల సమ్మె ఎమ్మెల్యేకి వినతి పత్రం



సత్తుపల్లి, అక్షిత న్యూస్: తెలంగాణ రాష్ట్రం లో గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టళ్ళలో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐదో రోజు సమ్మె పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ కి హాస్టల్ వర్కర్ సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమం సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావుమాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో,వసతిగృహాల్లో పని చేస్తున్న డైలీవేజ్ వర్కర్స్ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై సిఐటియు తలపెట్టిన నిరవధిక సమ్మె సత్తుపల్లి పట్టణంలో ఐదవ రోజు కొనసాగింది.సమ్మెలో గిరిజన హాస్టల్స్ డైలీవేజ్ కార్మికుల సమావేశంలో పాల్గొన్న గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కమీషనర్ 2017 సంవత్సరంలో జారీ చేసిన జిఓ 527 ప్రకారం కేటరింగ్ విధానం అమలు చేశారని దీంతో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఒక్కసారిగా నెలసరి వేతనం 12 వేల నుండి 9200 కు తగ్గించారని తక్షణమే అట్టి జీఓ ను రద్దు చేసి జిఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని,అలాగే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్థికశాఖ 2021 లో తెచ్చిన జిఓ 64 వల్ల డైలీ వేజ్ వర్కర్స్ కు నెలకు 4 నుండి 12 వేల రూపాయల వరకు తగ్గుతున్నాయని తక్షణమే అట్టి జీఓ ను రద్దు చేయాలని లేకుంటే సమ్మె ఉధృతం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు 10 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని తక్షణమే విడుదల చేయాలని కనీస వేతనం 26 వేలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గుర్తింపు కార్డులు,ఈ ఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలని పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని,వారసత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ మీ సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోకార్మికులు సీతారత్నం,లక్ష్మీదేవి,పార్వతి, సత్యావతి,లక్ష్మి,నాగమణి,ఎల్లమ్మ,పద్మ,జమలమ్మ,సునీత,వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## పరిశోధనలో ప్రసిద్ధ పత్రిక వైలీ...

**సంపాదకురాలితో ముఖాముఖి**



పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి. ప్రచురణ,విద్య, పరిశోధనలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన వైలీ పత్రిక సంపాదకురాలు డాక్టర్ స్వాగత బెనర్జీతో ముఖాముఖి కార్యక్రమం 'మీట్ ది ఎడిటర్'ని మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని జ్ఞాన భండాగారం (లైబ్రరీ)లో నిర్వహించారు.సమర్థవంతమైన పరిశోధన,ప్రచురణపై వ్యూహాలు ఇతివృత్తంగా సాగిన ఈ కార్యక్రమంలో ఐర్లాండ్ లోని ట్రినిటీ కాలేజ్ డబ్లిన్ నుంచి రసాయన శాస్త్రంలో పీహెచ్ డీ పట్టా పొందిన డాక్టర్ బెనర్జీ, తన పోస్ట్ డాక్టోరల్ లో భాగంగా టెక్నికల్ యూనివర్సిటీ డబ్లిన్, యూనివర్సిటీ కాలేజ్ కార్క్, హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో పొందిన అనుభవాన్ని వక్తలతో పంచుకున్నారు.ఒక మంచి పరిశోధనా పత్రాన్ని రూపొందించడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, దానిని ప్రచురించడానికి సరైన పత్రికను ఎంచుకోవడం (జర్నల్ మెట్రిక్స్),ఆ పత్రిక పరిధిని అర్థం చేసుకోవడం,పరిశోధనా పత్రాన్ని విశ్లేషించి,నాణ్యత,వాస్తవాలు, ప్రామాణికతను అంచనా వేయడానికి (పీర్-రివ్యూ) తగిన మార్గనిర్దేశనం,సంపాదకీయ అంచనాలకు తగ్గట్టుగా ఆయా పత్రాలు ఉన్నాయా అని సమీక్షించడం,ఉల్లేఖన ప్రభావాన్ని పెంచడంలో ఓపెన్-యాక్సెస్ ప్రచురణ పాత్ర వంటి అంశాలపై ఆమె విలువైన అంతర్దృష్టులను సదస్యులతో పంచుకున్నారు. గీతం అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని,తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.తొలుత, విలే ప్రతినిధి రాహుల్ దాస్ గుప్తా విలే వెబ్ సైట్ ను ఎలా వినియోగించుకోవాలో వివరించారు.ఆంగ్ల,ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ అతిథిని స్వాగతించి, కార్యక్రమానికి మంచి ఆరంభాన్నిచ్చారు.

## రాయదుర్గంలో అత్యాధునిక సదుపాయాలతో సరికొత్త

# పాస్‌పోర్టు సేవా కేంద్రం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం పాత ముంబయి రోడ్డులో సిరి బిల్డింగ్‌లో 31,000 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన కొత్త పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని సాంకేతిక పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్ల మెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి ,డాక్టర్ కే శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీ ,సిపిఓ,రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ స్నేహజ ఐ ఎఫ్ ఎస్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, పాస్‌పోర్టు సేవా కేంద్రం ప్రారంభంతో శేరిలింగంపల్లి ప్రజలకు పాస్‌పోర్టుకు సంబంధిత సేవలు మరింత చేరువలో, వేగవంతంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు.



మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పాస్‌పోర్ట్ అనేది భారతీయుల అంతర్జాతీయ గుర్తింపు పత్రం అని, అత్యవసర పరిస్థితుల్లో అవసరం ఏర్పడే ముందే యువత పాస్‌పోర్ట్ తీసుకోవాలని సూచించారు. కొత్త భవనంలో రోజుకు 1000 స్లాట్లు అందుబాటులో ఉండడం వల్ల సేవల సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కేంద్రం శేరిలింగంపల్లి ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలను అందించడంతో పాటు, అత్యవసర అవసరాల సమయంలో వేగవంతమైన సేవలు అందించేలా రూపుదిద్దుకుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 11 ఏళ్లలో పాస్‌పోర్టు సేవలను దేశ ప్రజలకు చేరువ చేయడానికి అనేక సంస్కరణలు చేపట్టారు. 2014లో దేశవ్యాప్తంగా 110 పాస్‌పోర్టు సేవా కేంద్రాలుండగా, నేడు ఆ సంఖ్య 550కు పైగా పెరగడం ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగించిందని, పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియను సులభతరం చేసి వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. ఇంతకుముందు టోలీచౌకీ షేక్‌పేట్‌లోని ఆనంద్ సిలికాన్ చిప్ భవనంలో కొనసాగుతున్న పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని ఇప్పుడు రాయదుర్గం సిరి బిల్డింగ్‌లోకి మార్చారు. అత్యాధునిక సదుపాయాలతో మంగళవారం ప్రారంభమైన ఈ కేంద్రం ఇకపై పూర్తిస్థాయిలో ప్రజలకు అన్ని సేవలను అందిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోనీ రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ అవగాహన కార్యక్రమం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మంగళవారం రోజు అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలనందు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య జి. కిషోర్ కుమార్ (సెంటర్ ఫర్ ఎర్త్, ఎట్ మాస్ ఫియర్ సైన్సెస్ మరియు ఓషియన్, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ) విచ్చేసి విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సూర్యుని నుండి వెలువడే అతినీలలోహిత కిరణాల నుండి భూమిని కాపాడేది ఓజోన్ పొర. భూమిపై సకల జీవరాసులకు ప్రాణలను కాపాడుతున్నది కూడా ఓజోన్ పొరే. ఓజోన్ పొర అంటార్కిటికా ప్రాంతంలో దెబ్బతినడాన్ని 1975 సంవత్సరములోనే శాస్త్రజ్ఞులు గుర్తించారు. అది నానాటికి పలుచనవుతూ 1987 నాటికి తీవ్రంగా దెబ్బతినింది. అభివృద్ధి పేరుతో మనుషులు చేసే చర్యల వలన ఉత్పత్తి అవుతున్న ప్రమాదకర వాయువులు, రసాయనాలు మరియు పకృతి వనరులు దుర్వినియోగం కూడా ఓజోన్ దెబ్బతినడానికి కారణాలు. ఓజోనును రక్షించుకునేందుకు ప్రపంచ దేశాలన్నీ సెప్టెంబరు 16 నాడు ప్రపంచ వ్యాప్తంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం భూమిపై ఉన్న సకల జీవరాసులకు కవచంగా ఉన్న ఓజోను పొరకు ఏర్పడిన నష్టాల గురించి ప్రజలకు వివరించి నష్ట నివారణ చర్యలు చేపట్టడమే అని అన్నారు. ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న వివిధ రకాల ఉత్పత్తులను వాడకుండా చేసేందుకు, చూసేందుకు,



ఆచరించేందుకు ప్రపంచ దేశాల మధ్య మాంట్రియల్ ప్రోటోకాల్ అనే ఒప్పందం సెప్టెంబరు 16న 1987 సంవత్సరములో కుదిరింది. ఐక్యరాజ్యసమితి వారు 1994లో రెజెల్యూషన్ పాస్ చేసి 1995 సెప్టెంబరు 16వ తేదీ నుండి ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం బిఫ్రమ్ సైన్స్ టు గ్లోబల్ యాక్షన్. ఓజోన్ పొర భూమియొక్క స్ట్రాటో ఆవరణలో ఉంటుంది. ఇది సూర్యుని యొక్క అతినీలలోహిత ( అల్ట్రా వైలెట్ ) కిరణాలను గ్రహిస్తుంది. ఓజోన్ ప్రధానంగా వాతావరణంలో రెండు పొరలుగా ఉంటుంది. 1. భూమికి దగ్గరగా సుమారు రెండు అడుగుల ఎత్తులో ట్రోఫోస్ఫెరిక్ ఓజోన్. ఇది కాలుష్య కారకమైనది. పంటలపై దీని చెడు ప్రభావం ఉండి దిగుబడి తగ్గిపోతూ ఉంటుంది. అలాగే శ్వాసకోశ వ్యాధులకు కారణభూతమౌతుంది. 2. స్ట్రాటోస్ ఫెరిక్ ఓజోన్. ఇది భూమికి 30 నుండి 50 కిలోమీటర్ల ఎత్తులో ఉండి సుమారు 25 నుండి 40 కిలోమీటర్ల మందంతో పాలపై మీగడలా భూమి ఉపరితలం చుట్టు ఉంటుంది. దీని ఫలితంగా అతినీలలోహిత కిరణాలు భూమిపై నేరుగా పడకుండ ఉంటాయి. ఆ పొరే కనుక లేకపోతే సకల జీవరాసులు నాశనమయ్యేవి. అంతేకాకుండా మానవులు చర్మవ్యాధులు, కంటి జబ్బులు, మానసిక వైకల్యం, క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల బారిన పడటంతో పాటు సంతానోత్పత్తి కూడా తగ్గిపోయి ఉండేది. కనుక ఓజోన్ పరిరక్షణకు చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తు తరాలకు మనము ద్రోహము చేసిన వారమవుతాము. ఓజోన్ పరిరక్షణకు క్లోరో, ఫ్లోరో కార్బన్ల వాడకాన్ని నిషేధించాలి. భూతాపాన్ని తగ్గించేందుకు వీలయ్యే అన్ని చర్యలు చేపట్టాలి. మొక్కలు, చెట్లను పెంచాలి. అడవుల నరికివేతను అడ్డుకోవాలి. పర్యావరణాన్ని రక్షించే చర్యలు చేపట్టాలి. సాంప్రదాయ ఇంధన వనరుల స్థానంలో సోలార్ విద్యుత్తు వాడకాన్ని పెంచాలి. ప్రకృతి ప్రసాదించిన వనరులను పరిమితంగా వాడుకోవాలి. సాధ్యమైనంత మేరకు వ్యక్తిగత వాహనాలను తగ్గించి ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలి. వీలైనంతవరకు సేంద్రియ ఉత్పత్తులనే వాడాలి. మనం నిత్యం వాడే వస్తువులలో పర్యావరణ హిత వస్తువులనే కొనుగోలు చేయాలి. ఎ. సి ల వాడకాన్ని తగ్గించాలి. అలాగే హెచ్.సి. ఎఫ్.సి.ఎస్, సి. ఎఫ్. సి. ఎస్ కు బదులు హైడ్రో కార్బనుతో తయురైనవే వాడాలి. సేంద్రియ ఎరువులనే ఉపయోగించాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించి జనపనార లేదా పత్తితో తయారుచేసే సంచులను వాడాలి. ఆర్ ఆర్ ఆర్ (రెడ్యూస్, రీ సైకిల్, రీ యూజ్)ను అమలుచేయాలి. ఈ విధమైన కార్యక్రమాలు చేపట్టి ఓజోనును రక్షించినచో అది మనలను రక్షిస్తుంది. ఇది మన అందరి సామాజిక బాధ్యత. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం చిత్తశుద్ధితో కృషి చేసినప్పుడే ఈవిధమైన కార్యక్రమాలు విజయవంతం అవుతాయి" అని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలందరిచేతా ఓజోన్ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మజ, వీరేశం, విద్యార్థిని, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్, అమ్మయ్య చౌదరి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** ఆర్ టి సి,సాయి బాబా నగర్ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అయ్యప్ప సొసైటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. నీతి, నిజాయతీ గా నిస్వార్థంతో, కాలనీ అభివృద్ధి ధ్యేయంగా అందరం కలసి మెలసి ఉంటామని మాకు మేముగా హామీస్తున్నాము. 11 మంది సభ్యులతో నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బత్తుల ధనరాజ్ గౌడ్, గౌరవాధ్యక్షులుగా మొద్దు సికిందర్ రెడ్డి, కావలి వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా హనుమంతు నరసింహ, కావలి సురేష్, ప్రధాన కార్యదర్శిగా గంగపురం యాదయ్య, ఉప కార్యదర్శిగా చేపూరి మణికంఠ, కోశాధికారిగా బొక్క శ్రీధర్ రెడ్డి, సభ్యులుగా అని రెడ్డి శ్రీధర్ రెడ్డి, అంగోస్ శ్రీనివాస్ నాయక్, పోలోజు బిక్షపతి చారి, అర్చన కృష్ణ,పల్సా రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## అక్టోబర్ 2,న దేశవ్యాప్తంగా నవోదయ ఏకలవ్య పాఠశాలల్లో మోడల్ యువ గ్రామసభ ప్రారంభం.

### జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ రాజేంద్రనగర్,



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి.** యువ పౌరులలో ప్రజాస్వామ్య విలువలు మరియు నాయకత్వాన్ని పెంపొందించే దిశగా ఒక ప్రధాన అడుగులో, భారత ప్రభుత్వంలోని పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ, అక్టోబర్ 2,న జవహర్ నవోదయ విద్యాలయాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మోడల్ యువ గ్రామసభ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. భారతదేశ పంచాయతీరాజ్ వ్యవస్థ యొక్క ఆధారాన్ని గ్రామసభ పనితీరుపై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించడం స్థానిక పాలన, నిర్ణయం తీసుకోవడం భాగస్వామ్య సంభాషణ ప్రక్రియలను అర్థం చేసుకోవడంలో వారికి సహాయపడటం ఈ చొరవ లక్ష్యం. ద్వారా. ఈ కార్యక్రమంలో, విద్యార్థులు గ్రామసభ కార్యకలాపాలను అనుకరించడంలో మార్గనిర్దేశం చేయడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ పొందనున్నారు. నిర్మాణాత్మక చర్చలు, సమిష్టి నిర్ణయం తీసుకోవడంలో పాల్గొనడానికి వారిని ప్రోత్సహించనున్నారు. మోడల్ యూత్ గ్రామసభ అనేది విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు,పౌర బాధ్యతను పెంపొందించడానికి రూపొందించబడిన ఒక వినూత్న బోధనా చొరవ. అట్టడుగు స్థాయి నిర్ణయం తీసుకునే ప్రక్రియలను అనుకరించడం ద్వారా, ఇది భవిష్యత్ నాయకులను పెంపొందించడానికి ప్రయత్నిస్తుంది. "భాగస్వామ్య పాలనపై లోతైన అవగాహనతో.," అని హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ రాజ్ (%చీ×=ఞా=%)లోని స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పంచాయతీ రాజ్ (సాపర్)లో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ భంజా అన్నారు. ఇటీవల నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయితీ రాజ్ క్యాంపస్‌లో శిరిడి ల అధ్యాపకులు, సీనియర్ కన్సల్టెంట్ సాపర్ కన్సల్టెంట్‌లకు రెండు రోజుల ఇంటెన్సివ్ శిక్షణను నిర్వహించారు, ఇక్కడ నిపుణులు ఈ ప్రతిష్టాత్మక చొరవ యొక్క చట్రం అమలుపై విస్తృతంగా చర్చించారు. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ శ్రీ విపుల్ ఉజ్వల్ జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమం అమలును పర్యవేక్షిస్తున్నారు. మోడల్ యూత్ గ్రామసభ యువతకు సాధికారత కల్పించడానికి, ప్రజాస్వామ్య సంస్కృతిని బలోపేతం చేయడానికి సామాజికంగా అవగాహన ఉన్న, పాల్గొనే దేశ అభివృద్ధికి కట్టుబడి ఉన్న తరాన్ని నిర్మించడానికి ఒక మైలురాయి చొరవగా భావిస్తున్నారు.

## ఘనంగా శ్రీ వైష్ణవ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదిన వేడుకలను చేర్యాల పట్టణం లోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం లో సోమవారం అర్ధరాత్రి నుండి మంగళవారం ఉదయం వరకు, వైదిక సంప్రదాయం లో ఉదయం 4 గంటల నుండి పంచ సూక్త పంచామృత అభిషేకం అలంకరణ, తిరువారధన ప్రాబోధి క అర్చన ఆరగింపు, తనీయవిన్నపం ప్రబంద సేవాకాలము ఉట్లుగొట్టుడు విష్ణు సహస్ర నామ పారాయణం భజన సంకీర్తనలు శ్రీకృష్ణ జన్మ వైభవం తదితర పూజాదికాలు అర్చకులు శేషాచర్యులు రాజు స్వామీ వేణు గోపాలచారి లు ఆగమశాస్త్ర ప్రకారంగా నిర్వహించ గా, యశోద అనే భక్తురాలు చిన్ని కృష్ణుడి నీ తన ఒడిలోక్ తీసుకో వడం గోపికలు చాడీలు చెప్పడం తల్లి యశోద కన్నయ్యను గారాబం చేయడం..ఆద్యంతం రాజు స్వామీ నేతృత్వం లో భక్తితో చూపించారు. ఈ కార్యక్రమంలో సరోజని, సరిత, లక్ష్మి, కళావతి, హరిన ఆండాళ్ జగదీశ్వర్, వెంకట్రాం, లక్ష్మణ్ , భద్రయ్య, తడ్క లింగమూర్తి, పద్మ, సనిత, భవాని, గీతాగోపాల్, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి..

### రాధాకృష్ణ యాదవ్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** బీజేపీ సేవా పక్షం 2025 – హాఫీజ్ పేట్ డివిజన్ కార్యశాల హుడా కాలనీ లో, ఈ సమావేశం హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన : బీజేపీ సేవా పక్షం కార్యశాల జిల్లా కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్ ఆర్.ఆర్. జిల్లా అర్బన్ బీజేపీ వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర శాఖ, జిల్లా శాఖ పిలుపుమేరకుసెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02.వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవా పక్షం డివిజన్ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలి, "హైదరాబాద్ విమోచనకు, తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలిసి తీరాలి , నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణ (హైదరాబాద్ నిజాం పాలలోని ప్రాంతం ) భారతదేశంలో విలీనం అయింది,అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని అని అన్నారు,ఈ సమావేశంలో బీజేపీ సేవా పక్షం డివిజన్ కన్వీనర్ అజిత్ సేనాపతి , డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు , మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు , బిజెపి జిల్లా ఐటీ సెల్ కో- కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి , బీజేపీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పృథ్వీ కాంత్ గౌడ్ , డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు రాజు ముదిరాజ్ , జగదీశ్వర్ గౌడ్ , మహిళా నాయకురాలు పార్వతి , నిర్మలా , డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , ప్రసాద్ పాత్రో , శివ ముదిరాజ్ , డివిజన్ బిజెపి నాయకులు పీ శ్రీనివాస్ , నరసింహా యాదవ్, శ్రీకాంత్ , రామ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రామచంద్ర యాదవ్, బాలరాజు, ఆకాష్ గౌడ్, లక్ష్మణ్ , బీజేవైఎం నాయకులు మహేష్ గౌడ్ , రామకృష్ణ , ఇతర నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# చిట్టీల కట్టి మోసపోయిన జర్నలిస్టు

### మోసం చేసి కుటుంభంతో హుడాయించిన ప్రభుద్ధుడు.

### ఐదు లక్షలు,2లక్షలు చెట్టీలు కట్టి మోసపోయిన బాధితులు.

### మోసపోయిన వారిలో ప్రముఖ జర్నలిస్టు. జర్నలిస్టు ఫిర్యాదుతో ఉదాంతం వెలుగులోకి.



**శంషాబాద్.(అక్షిత ప్రతినిధి)** శంషాబాద్ మున్సిపల్ మధురనగర్ ప్రాంతానికి చెందిన మంచర్ల శ్రీనివాస్, : లేట్ బాల్‌రాజ్, వయస్సు(50) సంవత్సరాలు, వృత్తి: రిపోర్టర్, కులం: (మాదిగ), : ఇంటి నం. 23-70, నం.ఫిర్యాదుదారుడు గత 20 సంవత్సరాలుగా శంషాబాద్ ఆర్ టి సి బస్టాండ్ సమీపంలో నివసిస్తున్న నిందితుడు/పల్లెమోని సురేందర్ ముదిరాజ్, అతని భార్య కవిత వద్ద చిట్ ఫండ్ మొత్తాలను డిపాజిట్ చేస్తున్నట్లు పేర్కొన్నాడు. సుమారు 14 నెలల క్రితం, ఫిర్యాదుదారుడు ₹5,00,000 చిట్ ఫండ్‌ను ప్రారంభించాడు. 19 నెలల క్రితం, అతను మరో ₹2,00,000 చిట్ ఫండ్‌ను ప్రారంభించాడు.అతనితో పాటు, అతని అత్తగారు కళావతి కూడా గత 13 నెలలుగా ₹3,00,000 చిట్ ఫండ్‌లో డిపాజిట్ చేస్తున్నారు. సురేందర్ 29-01-2025న నా నుండి ఒక ₹5,00,000 చిట్, ఒక ₹3,00,000 చిట్‌ను కొనుగోలు చేశాడు (తీసుకున్నాడు), తరువాత, 10-01-2025న, అతను మరో రెండు ₹5,00, 000 చిట్‌లను కొనుగోలు చేశాడు. ₹5,00,000 చిట్ జూన్‌లో పరిపక్వం చెందింది అలాగే ₹3,00,000 చిట్ జూలైలో 20 నెలలు పూర్త యింది. జూలై 2025 చివరి నాటికి ఫిర్యాదు దారునికి మొత్తం ₹18,00,000 చిట్ ఫండ్ మొత్తాన్ని చెల్లిస్తానని సురేందర్ హామీ ఇచ్చాడు, కానీ అతను చెల్లించలేదు. అతను పదే పదే అభ్యర్థించినప్పటికీ, అతను అతనికి హామీ ఇచ్చాడు కానీ డబ్బు తిరిగి ఇవ్వలేదు. ప్రస్తుతం, సురేందర్, అతని భార్య కవిత తమ ఫోన్‌లను స్విచ్ ఆఫ్ చేసి, ఇంటిని లాక్ చేసి ఖాళీ చేశారు. ఫిర్యాదుదారుడి నుండి, అనేక మంది ఇతరుల నుండి చిట్ ఫండ్ డబ్బును తీసుకున్నారు, వారి మాటలతో వారిని నమ్మించి, వారి చిన్న రికార్డు పుస్తకాలలో సంతకం చేశారు. చివరికి, వారు డబ్బు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారు. కాబట్టి చిట్ ఫండ్ల ముసుగులో తమను మోసం చేసినం దుకు సురేందర్ అతని భార్య కవితపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు అభ్యర్థించారు. కేసు యొక్క సంక్షిప్త వాస్తవాలు ఏమిటంటే, ఫిర్యాదుదారుడు గత 20 సంవత్సరాలుగా శంషాబాద్ ఆర్ ర్టీసీ బస్టాండ్ సమీపంలో నివసిస్తున్న నిందితుడు/పల్లెమోని సురేందర్ ముదిరాజ్, అతని భార్య నిందితుడు/కవిత వద్ద చిట్ ఫండ్ మొత్తాలను డిపాజిట్ చేస్తున్నట్లు పేర్కొన్నాడు. సుమారు 14 నెలల క్రితం, ఫిర్యాదుదారుడు ₹5,00,000 చిట్ ఫండ్‌ను ప్రారంభించాడు. 19 నెలల క్రితం, అతను మరో ₹2,00,000 చిట్ ఫండ్‌ను ప్రారంభించాడు.ఇద్దరూ నడిపిస్తున్నారు. అతనితో పాటు, అతని అత్త కళావతి కూడా గత 13 నెలలుగా ₹3,00,000 చిట్ ఫండ్‌లో డిపాజిట్ చేస్తున్నారు. సురేందర్ 29-01-2025న నా నుండి ఒక ₹5,00,000 చిట్ అనంతరం ₹3,00,000 చిట్‌ను కొనుగోలు చేశాడు (తీసుకున్నాడు), తరువాత, 10-01-2025న, అతను మరో రెండు ₹5,00,000 చిట్‌లను కొనుగోలు చేశాడు. ₹5,00,000 చిట్ జూన్‌లో పరిపక్వం చెందింది ₹3,00,000 చిట్ జూలైలో 20 నెలలు పూర్తయింది. జూలై 2025 చివరి నాటికి ఫిర్యాదుదారునికి మొత్తం ₹18,00,000 చిట్ ఫండ్ మొత్తాన్ని చెల్లిస్తానని సురేందర్ హామీ ఇచ్చాడు, కానీ అతను చెల్లించలేదు. అతను పదే పదే అభ్యర్థించినప్పటికీ, అతను అతనికి హామీ ఇచ్చాడు కానీ డబ్బు తిరిగి ఇవ్వలేదు. ప్రస్తుతం, సురేందర్ మరియు అతని భార్య కవిత తమ ఫోన్‌లను స్విచ్ ఆఫ్ చేసి, ఇంటిని లాక్ చేసి ఖాళీ చేశారు. ఫిర్యాదుదారుడి నుండి అనేక మంది ఇతరుల నుండి చిట్ ఫండ్ డబ్బును తీసుకున్నారు, వారి మాటలతో వారిని నమ్మించి, వారి చిన్న రికార్డు పుస్తకాలలో సంతకం చేశారు. చివరికి, వారు డబ్బు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారు. కాబట్టి చిట్ ఫండ్ల ముసుగులో తమను మోసం చేసినందుకు సురేందర్, కవితపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు అభ్యర్థించారు.

పై పిటిషన్‌లోని విషయాల ప్రకారం, నేను చిట్ ఫండ్ చట్టం 1982లోని జతీ. చీశీ. 838/2025, 316(2), 318(4) 76లో కేసు నమోదు చేసాను. . అశోక్ వర్మ ఎస్ ఐ పి కి దర్యాప్తును అప్పగించాను. (అసలు ఫిర్యాదు దీనితో జతచేయబడింది)సైబరాబాద్ పరిధిలోని ఆర్ జి ఐ ఎ పి ఎస్ కే బాలరాజు కేసును ధర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే గాంధీని కలిసిన ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** హాపిజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పి. ఎ. సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి,అభినదించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. అదేవిధంగా ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాలో అందు బాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ అధ్యక్షులు విఘ్నేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కిషన్, ట్రెజరర్ సాంబశివ రెడ్డి, లీగల్ సెక్రెటరీ వేణు గోపాల్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ నర్సింలు, ప్యానల్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రుచికరమైన ఆహారం అందించాలి

**అసంపూర్తి పనులను పూర్తి చేయాలి**

**గండీడ్, హన్వాడ మండలాల్లో విస్తృత పర్యటన**

**కలెక్టర్ విజయేందిర బోయి**







**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** గండీడ్ మండలంలో బిసివసతి గృహం,గిరిజన సంక్షేమ శాఖ మినీ గురుకుల పాఠశాల, అంగన్ వాడి కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ బిసి.బాలుర వసతి గృహం అదనపు తరగతి గదులు అసంపూర్తి పనులు వెంటనే పూర్తి చేయుటకు అంచనాలు రూపొందించి పంపించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గండీడ్ మండలం లో పర్యటించారు.మండల కేంద్రంలో ప్రభుత్వ బి. సి.బాలుర వసతి గృహాన్ని, గిరిజన సంక్షేమ మినీ గురుకుల పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.వసతి గృహంలో వంట గది,స్టోర్ రూమ్,డార్మిటరీ పరిశీలించి సమస్యలు ఉన్నాయా తెలుసుకున్నారు వసతి గృహం పక్కనే అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు నిర్మించి అసంపూర్తిగా వదిలివేసిన భవనం ను కలెక్టర్ పరిశీలించారు.

2017 సంవత్సరంలో అదనపు తరగతి గదులను నిర్మించి ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్ తదితర పనులు పూర్తి కాక అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని బి.సి.అభివృద్ధి అధికారిని వివరించారు.అసంపూర్తి పనులు పూర్తి చేయుటకు అంచనా ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మండలంలో గిరిజన సంక్షేమ మినీ గురుకుల బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్టోర్ రూం ను పరిశీలించారు వంటగది పరిశీలించారు వంట గదిలో మధ్యాహ్న భోజనంకు వండిన భోజనాన్ని పరిశీలించి పప్పు, చారు ఒకటే లాగా ఉంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం మెనూ ప్రకారం పెట్టారా? అని అడిగారు మెనూ ప్రకారం ఉదయం ఇడ్లీకి బదులుగా టమాటా రైస్ పెట్టారని హెడ్ మాస్టర్ వివరించారు.ఇడ్లీ పిండి లేనందున సరఫరా కానందున టమోటా రైస్ పెట్టినట్లు తెలిపారు.

పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది జాగ్రత్తగా పరిశుభ్రంగా ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఐదవ తరగతి గదిలోకి వెళ్ళి పాఠశాలలో బోధన, కల్పిస్తున్న మౌలిక వసతులు, అందిస్తున్న విద్య, మధ్యాహ్న భోజనం పై విద్యార్థులను కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. హెల్త్ చెకప్ గురించి వాకబు చేశారు టాయిలెట్స్ ఉన్నాయా ? ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం అందుతుందా అని అడిగింది.

**ఎం.పి.డి. ఓ.ను పర్యవేక్షణ చేయాలని సూచించారు.**

గండిడ్ మండలం పగిడియాల గ్రామంలో పల్లె దవాఖాన, ఆయుష్ ఆరోగ్య మందిరం, అంగన్వాడి కేంద్రంలను ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.పల్లె దవాఖాన సందర్శించి ఆశా వర్కర్స్ తో పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి. ఈ.డి. డి, ఓ.పి నమోదు పరిశీలించారు గర్భిణీ లు, మాతా శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాతా,శిశు సంరక్షణ, గర్భిణీ స్త్రీల చెకప్,హై రిస్క్ కేసుల చికిత్స తదితర అంశాలపై వారికి అవగాహన కలిగించాలి అన్నారు అదే విధంగా రక్త హీనత ఉన్న మహిళలకు కూడా ప్రత్యేక శ్రద్ధ కనపరచి చికిత్స అందించాలని అన్నారు. అనంతరం పూర్వ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీకేంద్రం 1 అంగన్వాడీకేంద్రం 2ని తనిఖీ చేశారు. అంగన్వాడీ.1 లోని మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారు అని అడిగారు మొత్తం 15 మంది పిల్లలు ఉన్నారు అంగన్వాడీ 2 లోని మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారు? తెలుసుకున్నారు మొత్తం 20 మంది పిల్లలు ఉన్నారు అని, రెండు అంగన్వాడి కేంద్రాలు ఒకే చోట నిర్వహణ గురించి పరిశీలించి సూచనలు చేశారు గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారు?, వాళ్లకు ఈ రోజు గుడ్లు పెట్టారా? అని అడిగారు పిల్లలకు,గర్భిణీ ,బాలింతలకు పౌష్టిక ఆహారం,గుడ్లు సక్రమంగా అంద చేయాలని,వారి బరువు,ఎత్తు పర్యవేక్షణ చేయాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.

**హన్వాడ మండలంలో పర్యటించిన కలెక్టర్**

హన్వాడ మండలం లో కోతులాబాద్ గ్రామం పి. హెచ్.సి.ని, రామన్న పల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలించారు పి. హెచ్.సి.లో ఓ.పి.నమోదు. ఎటువంటి కేసులు వస్తున్నాయి మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు జ్వరం,దగ్గు,జలుబు ఒళ్ళు నొప్పుల తో వస్తున్నారు అని తెలిపారు. ఈనెల డెంగ్యూ కేసులు ఏమైనా వచ్చాయా అని అడిగారు, ఆసుపత్రిలో మందులు మందుల గది, ల్యాబ్ రూం ను పరిశీలించారు అనంతరం రామన్నపల్లిలో

ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రగతి పై కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని సమీక్షించారు.కలెక్టర్ వెంట బి. సి.అబివృద్ధి అధికారిణి ఇందిర, మండల,గ్రామ అధికారులు తదితరులు ఉన్నారు.

# సాయుధ పోరాట స్ఫూర్తితో పోడుభూములు సాధించుకుందాం

**:జమ్ముల**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** దున్నేవాడికే భూమి కావాలనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటం ఫలితంగా భారతదేశంలో లక్షలాది ఎకరాల భూములు పేదలకు దక్కాయని అదే పోరాట స్ఫూర్తితో తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పేదలకు భూములు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని అట్టి పోరాట స్ఫూర్తితో పోడు భూములకు పట్టాలు వచ్చే వరకూ పోరాటం కొనసాగిద్దామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాల్లో భాగంగా చెరుకుపల్లి లో గడ్డం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జితేందర్ రెడ్డి మాట్లాడుతూ చెరుకుపల్లి తుమ్మల నగర్ లో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాట ఫలితంగా పేదలకు ఇళ్ల స్థలాలు దక్కాయని అట్టి స్థలాల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయితే ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఫారెస్ట్ అధికారులు గిరిజన ప్రజల పట్ల మంచి మనసుతో ఆలోచించాలని వారికి ఇల్లు కట్టుకునే అవకాశం ఇవ్వాలని లేదంటే ఆందోళన తప్పదు అని హెచ్చరించారు. అదేవిధంగా గత 35 ,40 సంవత్సరాల నుంచి సాగులో ఉన్న భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు దక్కకుండా చేసిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సాగు చేసుకుంటున్న పోడు భూములను పేదలకు పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గిరిజనలు ఐక్యంగా ఉండి పోడు భూములు సాధించుకునే వరకు ఉద్యమిస్తూ సిపిఐ పార్టీ నాయకత్వాన బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహా రావు, వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరావు,మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు పోటు కళావతి, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ, పాలకుర్తి వీరయ్య, గడ్డం కృష్ణయ్య ,తాటి రాజులు, తాటి కుమారి,దారా రాజులు, తాటి రాజమ్మ ,సులోచన, రాజమ్మ ,సీతారాములు, తాటి ప్రసాదు ,తాటి పవన్ కుమార్, శంకర్,రాంబాబు,నరేష్,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొర పరిరక్షణ మనందరి బాధ్యత

**: పర్యావరణవేత్త గోకా రామస్వామి**



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** భూమిపై జీవం మనుగడకు ఓజోన్ పొర చాలా ముఖ్యమని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణవేత్త గోకా రామస్వామి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నర్సంపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో "స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్" ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.సదస్సులో రామస్వామి మాట్లాడుతూ, సూర్యుడి నుండి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి ఓజోన్ పొర మనల్ని కాపాడుతుందని వివరించారు. ఈ రక్షణ కవచం దెబ్బతింటే ప్రజలు అనేక అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాలుష్యాన్ని తగ్గించి, పచ్చని చెట్లను పెంచడం ద్వారానే ఓజోన్ పొరను కాపాడగలమని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, మరియు సోషల్ టీచర్ రవి కూడా ప్రసంగించారు. ఇంటి పైకప్పు ఎంత ముఖ్యమో, ఈ భూమికి ఓజోన్ పొర అంతే ముఖ్యమని వారు పేర్కొన్నారు. కాలుష్యాన్ని నివారించి, పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి** ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తే వారి భాధ్యత మరింత పెరిగినట్లు అనిపిస్తుందని మూడుచింతలపల్లి మండల విద్యాధికారి భాగ్యమణి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని కేశవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి భాగ్యమణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉత్తమ ఉపాధ్యా యులను సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన రేణుక రెడ్డి, ప్రశాంతి, జీవనజ్యోతి, సంధ్యారాణి లను శాలువా, పూలమాలలు వేసి మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. విద్యాధికారిని మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవల్ని ప్రశంసిస్తూ ఈ సన్మానాల వల్ల వారి యొక్క బాధ్యత మరింత పెరిగిందని గుర్తు చేయడం జరిగింది. సమాజంలో ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్తూర్ జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు, లక్ష్మాపూర్ జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శంకర్, కేశవాపూర్ జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మూడుచింతలపల్లి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సంధ్యారెడ్డి, ఉద్దెమర్రి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను కలిసిన నర్సాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వలిగొండ అక్షిత న్యూస్:** మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడు కావటి నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి సమక్షంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం నర్సాపురం గ్రామ సమస్యల గురించి ఎమ్మెల్యే కు వివరించారు ఆయన సానుకూలంగా స్పందించి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అంతేకాకుండా నర్సాపురం గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామాన్ని అభివృద్ధి చేద్దామని అన్నారు అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావటి మత్స్యగిరి, ఉపాధ్యక్షులు కూరెళ్ల దేవేందర్, ప్రధాన కార్యదర్శి పీసరి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుధాకర్, నాయకులు నరహరి, జక్కుల వెంకన్న, గండు నరేష్, కావటి బిక్షం, కావటి లింగస్వామి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** పర్వతగిరి మండలం, అన్నారం షరీఫ్ గ్రామంలో నెక్కొండ మండలం రెడ్లవాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కప్పాల నరేశ్–మౌనిక దంపతుల కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చిన్నారిని ఆశీర్వదించి, అతని ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కొత్తపల్లి రత్నం, మాజీ ఎంపీటీసీ బట్టు రాములు, మాజీ ఉప సర్పంచ్ బర్ల వీరభద్రయ్య, రావుల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ బి - పడాయి బి : వనపర్తిలో 3 రోజుల శిక్షణ




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో "పోషణ్ బి - పడాయి బి" (పోషణతో–చదువు కూడా) కార్యక్రమంలో భాగంగా 0 నుండి 6 సంవత్సరాల పిల్లల సంపూర్ణ అభివృద్ధి, 3 నుండి 6 సంవత్సరాల పిల్లల అభ్యాసం పై 3 రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం నుండి వనపర్తిలో నిర్వహించారు. ఈ శిక్షణలో సీడీపీవో హాజీరా, సూపర్వైజర్లు జ్యోతి, నాగరాణి, సుధా పాల్గొని మార్గనిర్దేశనం చేశారు. వనపర్తి ప్రాజెక్ట్ అంగన్వాడి టీచర్లు, పోషణ్ అభియాన్ శేఖర్ కూడా పాల్గొన్నారు.

# గీతంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం

### ఓజోన్ పొరను కాపాడుకుందాం

### అతినీలలోహిత కిరణాల నుంచి భూమిని రక్షించుకుందాం



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** ఓజోన్ పొరను కాపాడుకోవడం, అతినీలలోహిత (యూవీ) వికిరణం నుంచి భూగ్రహాన్ని రక్షించుకోవడంపై అవగాహనను పెంపొందించడానికి మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఓజోన్ క్షీణించే పదార్థాలను (ఓడీఎస్) దశలవారీగా తొలగించడం ,హానికరమైన అతినీలలోహిత వికిరణం నుంచి భూమిని రక్షించడం లక్ష్యంగా జరిగిన అంతర్జాతీయ ఒప్పందం– మాంట్రియల్ ప్రోటోకాల్ (1987) వార్షికోత్సవాన్ని పున:శ్చరణ చేసుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ రంధి ఉమాదేవి,డాక్టర్ టి.బి. పాత్రుడు సమన్వయంతో,సైన్స్ విద్యార్థులు రుద్రారంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. చర్మ క్యాన్సర్, కంటి రుగ్మతలు,పర్యావరణానికి హాని కలిగించే ప్రమాదకరమైన యూవీ కిరణాల నుంచి భూమిపై జీవాన్ని రక్షించడంలో ఓజోన్ పొర యొక్క కీలక పాత్రను ఈ కార్యక్రమంలో ప్రధానంగా ప్రస్తావి ంచారు. ఓజోన్ క్షీణించే పదార్థాలను దశలవారీగా తొలగించడం ఓజోన్ పొర పునరుద్ధరణకు మాత్రమే కాకుండా గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను ఎలా తగ్గించిందో, తద్వారా ప్రపంచ వాతావరణ పరిరక్షణకు ఎలా ఉపకరిస్తుందో విద్యార్థులు వివరించారు. ఓజోన్ రక్షణ, వాతావరణ స్థిరత్వం, పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించడం మధ్య సంబంధాన్ని గుర్తించాలని వారు పాఠశాల పిల్లలను ప్రోత్సహించారు. సృజనాత్మకతను ప్రేరేపించడానికి, పాఠశాల విద్యార్థులను పర్యావరణ నేపథ్య చిత్రాలను వేయడానికి ప్రోత్సహించి,విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి తమ హృదయపూర్వక మద్దతును అందించడమే గాక,ఆయా కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. రోగ్యకరమైన, మరింత స్థిరమైన భవిష్యత్తు కోసం ఓజోన్ క్షీణించే పదార్థాలను తొలగించడం, వాతావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను స్వీకరించడానికి మద్దతివ్వాలనే పిలుపుతో కార్యక్రమం ముగిసింది.




## మాజీ ఎమ్మెల్యే పొగాకు అయ్యప్ప 14వ వర్ధంతి

### కొత్తకోటలో అఖిలపక్ష ఐక్యవేదిక ఘన నివాళి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** మాజీ ఎమ్మెల్యే పొగాకు అయ్యప్ప 14వ వర్ధంతి సందర్భంగా కొత్తకోటలోని అయ్యప్ప చౌరస్తాలో అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గారి తమ్ముడు పొగాకు విశ్వేశ్వర్, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మరియు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ,వనపర్తి అసెంబ్లీ ఏర్పడిన నాటి నుండి ఎమ్మెల్యేలలో మొదటిసారి బీసీ వర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత పొగాకు అయ్యప్ప గారిదేనని గుర్తుచేశారు. వారి తరువాత జయరాములు గారు, డాక్టర్ బాలకృష్ణ గారు మాత్రమే బీసీ ఎమ్మెల్యేలుగా గెలిచారని, రాబోయే ఎన్నికల్లో బీసీ వర్గం అంతా ఏకమై బీసీ ఎమ్మెల్యేలు గెలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొని అయ్యప్ప గారి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఉదయమ్మ దేహం భావి వైద్యులకు ప్రయోగమయ్యింది

### ఆశ్రమ వాసి మరణానంతరం

### మెడికల్ కాలేజీకి దేహాన్ని అందించిన నిర్వాహకులు




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ ప్రశాంత్ నగర్ సహృదయ ఆశ్రమం నివాసి ఉదయమ్మ 69 నివాసి అనారోగ్యంతో మరణించగా, నిర్వాహకులు యకూబీ చోటేమియా సమాజ హితం కోరి, వైద్య విద్యా నిమిత్తం, మెడికల్ కాలేజీకి శరీర దానం చేయుటకు అంగీకరించగా, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్స్ లో దేహాన్ని కేఎంసీ అనాటమీ విభాగానికి అప్పగించారు. ప్రొఫెసర్ డా,శశికాంతా అనాటమీ విభాగాధిపతి ఆదేశం తో అనటమీ వైద్య విద్యార్థులు, సిబ్బంది ప్రేమ్ కుమార్, యాద గిరి, ప్రణయ్ దేహాన్ని అనటమీ విభాగానికి తరలించారు . డాక్టర్ శశి కాంతా మాట్లాడుతూ బావి వైద్యులకు వైద్య విద్య అధ్యయనం కోసం, శాస్త్ర పరిశోధన కోసం, సర్జరీని నేర్చుకోవడానికి ఉదయమ్మ దేహం వైద్య పాఠం అయింది అని, ప్రొఫెసర్ అన్నారు, అందరికి ధన్యవాదములు తెలిపారు. వివరాలకు 8790548706, 9490133650 ఈ ఫోన్లను సంప్రదించ వలసిందిగా కోరినారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు ఎం పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ రాజేంద్రప్రసాద్,హనుమకొండ జిల్లా ఉపాఅధ్యక్షులు ఏ కేదారి పాల్గొన్నారు.